క్లుప్తంగా

విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ



ఎడపల్లి: మండలంలోని ఠానాకలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి నర్సింలు గురువారం విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. 12 ఏళ్లుగా ఆయన పుస్తకాలు పంపిణీ చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల హెచ్ఎం సుశీల్ కుమార్, మిథిలేష్ పంతులు, పోల రమేష్ అభినందించారు.

ప్రహరీ నిర్మించండి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఆర్టీసీ డీపో మేనేజర్ స్వామి గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి కార్యాలయంలో కలిశారు. రోడ్డు నిర్మాణ పనుల సమయంలో ఆర్టీసీ ప్రహరీని కూల్చి వేశారని, దీంతో వర్షపు నీరు డీపోలోకి చేరుతుందని, ప్రహరి గోడ నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో పాటు డీపోలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్ పర్సన్ చర్యలు చేపడుతామని డీఎంకు తెలిపారు. డీఎం వెంట ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

సెలవుల్లో బోధన్ పట్టణ ఎస్‌హెచ్‌వో

బోధన్‌టౌన్: బోధన్ పట్టణ ఎస్‌హెచ్‌వో ప్రేమ్ కుమార్ మూడు రోజులు వ్యక్తిగత సెలవులో వెళ్లారు. తిరిగి శనివారం విధుల్లో చేరుతారని ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

నిధులను వెనక్కి తెప్పించాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన రూ. కోట్ల నిధులను ఇతర జిల్లాలకు తరలించడం తగదని, ఆ నిధులను వెనక్కి తెప్పించి స్థానిక మార్కెట్ కమిటీలో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నాయకులు మార్కెట్ కమిటీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, యమాద్రిభాస్కర్, గుర్రం విజయ్, కిరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కావలెను

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని హెచ్ఎం లక్ష్మీ నారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ పిప్పెర గణేష్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 9441043002 నంబరులో సంప్రదించాలని సూచించారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



రుద్రూర్: కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పని చేయాలని పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజిరెడ్డి నూతనంగా ఎన్నికైన పార్టీ మండల అధ్యక్షులకు సూచించారు. కోటగిరి, రుద్రూర్ మండల కేంద్రాల్లో గురువారం ఆయన పర్యటించి ఆయా మండలాల అధ్యక్షులు పుప్పాల శంకర్‌ను, షాహీద్, తోట అరుణ్‌కుమార్‌ను ఆయన సన్మానించారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

డొంకేశ్వర్(ఆర్మూర్): కొత్తగా పట్టాపాసు పుస్తకాలు పొందిన రైతుల నుంచి డొంకేశ్వర్ వ్యవసాయాధికారులు బీమా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

బోధన్‌టౌన్: ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద పట్టణంలోని రాకాసీపేట్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల చెక్కును నిజామాబాద్ బ్రాంచ్ రీజినల్ మేనేజర్ ఎం. శ్రీకాంత్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద ఎస్‌కే పాషా రూ. వెయ్యి చెల్లించారన్నారు. ఆయన ప్రమాదంలో మృతి చెందడంతో చెక్కును కుమారుడికి అందజేసినట్లు తెలిపారు. 18 నుంచి 65 ఏళ్లలోపు ఉన్న ఖాతాదారులు ఈ పథకాన్ని అర్హులని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ నవీన్‌కుమార్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సురెన్స్ ఎమ్ఎస్ఎమ్ శ్రీనివాస్, సీఎస్ఎమ్ మణికంఠ బ్యాంకు సిబ్బంది లాలయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బోధన్‌రూరల్(బోధన్): మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి సమస్యలు పరిష్కరించాలని టీజీవీపీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాల నాగేష్ కోరారు. ఈ మేరకు ధర్నా నిర్వహించి అనంతరం ఆయన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం బోధన్ తహసీల్దార్ వరప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు మాధవ్, యశ్పాల్ సింగ్, మహేష్, శివం రాము, ఆదినారాయణ, సాయి కిరణ్, చంద్రకాంత్, శంకర్ పాల్గొన్నారు.

కూలీలతో పారిశుధ్య పనులు

- అడ్డుకున్న గ్రామ పంచాయతీ కార్మికులు
- సమ్మెను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ
- ఉద్యోగాలను క్రమబద్ధీకరించే వరకు సమ్మె చేస్తామని వెల్లడి



నవీపేటలో పనులను అడ్డుకుంటున్న పంచాయతీ కార్మికులు

నవీపేట: ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్‌తో గ్రామ పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తుంటే ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. దీంతో నవీపేట్ పాలకవర్గం ప్రైవేట్ కూలీలతో గురువారం చెత్తను తొలగించేందుకు ప్రయత్నించగా కార్మికులు వారిని అడ్డుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పథకం కింద జిల్లాలో 13 పంచాయతీలను ఎంపిక చేయగా అందులో నవీపేట ఒకటి. అందుకు చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుండగా కార్మికులు అడ్డుకోవడంతో పనులు నిలిపివేశారు.



కోటగిరిలో వంటా వార్పు..

పెర్కిట్(ఆర్మూర్): సఫాయి కార్మికులు నిజమైన దేవుళ్లు అని పేర్కొన్న సీఎం కేసీఆర్ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారి పట్ల నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు డిమాండ్ చేశాడు. కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య శివాజి, జేఏసీ నాయకులు రాజన్న, గంగామణి, లింగవ్వ, పోసాని తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: న్యాయమైన డిమాండ్ల సాధనకు జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె 8వ రోజుకు చేరింది. ఐనప్పటికి ప్రభుత్వం స్పదించనందున కోటగిరి మండల కేంద్రంలో జీపీ కార్మికులు వంట వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. శిభిరాన్ని సీపీఎం నాయకులు మహమ్మద్ ఖాన్, డీవైఎఫ్ఐ నాయకులు శోభన్ సందర్శించి మద్దతు ప్రకటించారు. కార్మికులు ఆనంద్, పోశెట్టి, ఈశ్వర్, మక్కవ్వ, సాయవ్వ పాల్గొన్నారు.



ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో..

బల్దియా అభివృద్ధికి రూ. 15.21 కోట్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పద్మాశరత్ రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ బల్దియా పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 15.21 కోట్లకు ఆమోదం లభించిందని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి తెలిపారు. గురువారం బల్దియా కార్యాలయంలోని చైర్ పర్సన్ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల చొరవతో పట్టణ ప్రగతిలో కేటాయించిన నిధులతో పట్టణాన్ని సుదరీకణగా తీర్చిద దిద్దామన్నారు. ఈ నిధులతో పట్టణంలోని రూ. 2 కోట్లతో శక్కర్ నగర్ కాలనీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమ్యునిటీ హాల్స్ నిర్మాణం, రూ. 25 లక్షలతో పట్టణ శివారులోని అంబం గేట్ వద్ద స్వాగత తోరణ నిర్మాణం, రూ. 3.68 కోట్లతో పట్టణంలో బీటీ రోడ్ల నిర్మాణం, 3.95 కోట్లతో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మూడు సీసీ రోడ్ల నిర్మాణం, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రూ. 3.83 కోట్లతో సీసీ డ్రైనేజీల నిర్మాణం, రూ. 75 లక్షలతో పట్టణంలోని12 వార్డులోని చమ్‌డా గల్లీలో స్టోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం రూ. 50 లక్షలతో పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్‌బేస్, బస్ షల్టర్‌ల నిర్మాణం, రూ. 25 లక్షలతో ఆచన్‌పల్లి కమాన్ వద్ద స్వాగత తోరణ నిర్మాణంతో పాటు పట్టణంలోని 25 వార్డు రాకాసీపేట్ కాలనీలో, 34 వార్డులో కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఆచన్‌పల్లి కమాన్ వరకు ప్రధాన రహదారికి ఇరు వైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు కోర్టు కేసుల వలన నిలిచిపోయాయని తెలిపారు. వర్ష కారణంగా రోడ్లపై గల గుంతల్లో నిలిచి నీటిని వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మొరం వేయించేలా చర్యలు చేపడుతామని వెల్లడించారు. సమావేశంలో కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, పిట్ల సత్యం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే నిధులు మంజూరు

బోధన్: ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్ కృషితో పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 15 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారంలు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపస్ ఆఫీసులో కౌన్సిలర్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు తోకల గంగారెడ్డి, దూప్‌సింగ్, పీ. గంగాధర్ గౌడ్, అబ్దుల్లా, అశ్వక్,పాల్, రవి శంకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయం



ఆర్మూర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

ఆర్మూర్: తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా అనవసరమని, రోజుకు మూడు గంటలు సరఫరా చేస్తే చాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విషం కక్కిన వాఖ్యలు దుర్మాగమని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్‌లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు శవ యాత్ర నిర్వహించి రైతుల సమక్షంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణ వ్యతిరేక పార్టీలే న్నారు..24గంటల విద్యుత్ ఇవ్వడంతోనే తెలంగాణ రాష్ట్రంలో పంటల దిగుబడి రావడంతో దేశంలోనే అగ్రస్థానంలో నిలవడానికి కారణమన్నారు. మూడు గంటల కాంగ్రెస్, మోటార్లకు మీటర్లు బిగించే బీజేపీ మనకు వద్దన్నారు. 3గంటల కరెంట్ వద్దు..24గంటలే ముద్దు అంటూ నినాదాలు చేశారు. దినికి ముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల దరఖాస్తులను స్వీకరించారు. ఈనెల 16 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దళిత రత్న అవార్డు అందుకున్న చేపూర్ సర్పంచి ఇందూర్ సాయన్నను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు, గంగా మోహన్ చక్రు, ఇంతియాజ్, ఆకుల రాము, బండారి శాల ప్రసాద్, ఫయాజ్ అలీ, అబ్దుల్ రెహ్మాన్, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, సీనియర్ నాయకులు పండిత్ ప్రేమ్, ఖాందేష్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



బోధన్‌రూరల్/రెంజల్: అయేషా ఫాతియా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో 19న నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సతీమణి కోరారు. గురువారం సాలూర మండలంలోని జాడిజమల్‌పూర్ గ్రామంలో బోధన్, సాలూర మండలాలు, రెంజల్ మండలం దూపల్లిలో ఆమె స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి హెల్త్ క్యాంప్‌పై అవగాహన కల్పించారు. సాలూరలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వీరయ్య కుటుంబానికి బీఆర్ఎస్ బీమా కింద రూ.2 లక్షల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, జడ్పీటీసీ లక్ష్మీ, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్లు గంగారెడ్డి, శరత్, సర్పంచ్‌లు సాయరెడ్డి, శ్రీదేవికిష్టయ్య, రొద్ద విజయలింగం, లలితబాబునాయక్, వాణి పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న నర్సింగ్‌రావు

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ నర్సింగ్‌రావు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం మున్సిపల్ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి అనుబంధ సంస్థ రెండవ మహాసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల 8నెలల ఏరియర్స్ చెల్లించాలని, 12వ పీఆర్సీ కమిటీ వేసి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ క్రమబద్ధంగా అమలు చేయాలన్నారు. అనంతరం ఆర్మూర్ మున్సిపల్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా నర్సింగ్‌రావు, అధ్యక్షుడుగా బాబురావు, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రఫీ, ఉపాధ్యక్షుడుగా రవి, గంగమోహన్, రాహుల్, అశోక్. జాయింట్ సెక్రెటరీగా. దేవలరాజు, మైదం చిన్నుబాయ్, సుభద్ర, ఏం వెంకటేష్, అనిల్, కోశాధికారిగా టి.భాను కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు.

రోడ్డు కోసం రిలే దీక్షలు



రెంజల్(బోధన్): రెంజల్ గ్రామం నుండి ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి వరకు గల బందల్ల రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని రెంజల్ గ్రామ రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి. మూడున్నర కిలోమాటర్ల రోడ్డుకు గత 8 సంవత్సరాల కిందట అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని రైతులు తెలిపారు. టీఆర్ఎస్ పాలకులు భూమి పూజ చేసి వదిలిపెట్టారని ఆరోపించారు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనాల్సి వస్తుందని వాపోయారు. ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల మీదుగా రెంజల్ శివారులోని పంటపోలాలకు చేరుకునాల్సి వస్తుందని పేర్కొన్నారు. రైతులు సమస్యలకు పాలకులు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. రెడ్డికా సంఘం పెద్దలు అగ్గు జగదీశ్, జలం గంగాధర్, దేశ్‌పేట్ పోశెట్టీ, అన్నం పోశెట్టి, సింగ చిన్న లస్మన్న, చుక్కరాజుగౌడ్, శ్రీనివాస్, వెంకటీ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదుకు డిమాండ్



ఆర్మూర్‌టౌన్: వామపక్ష విద్యార్థి సంఘాలపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దల నాగరాజు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం విద్యార్థి సంఘాలపై జరిపిన దాడికి నిరసనగా పీడీఎస్‌యూ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఖమ్మంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం దిష్టిబోమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ గుర్తింపును రద్దు చేసి, యాజమన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చారించారు. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, జోహర్‌సింగ్, సిద్దు అనిల్, మహేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువు తయారీతో ఆదాయం



నాగేంద్రనగర్‌లో తయారు చేసిన సేంద్రియ ఎరువును విక్రయిస్తున్న సర్పంచ్ మంజుల

మోర్తాడ్(బాల్కొండ): ఇండ్ల నుంచి సేకరిస్తున్న తడి చెత్త పొడి చెత్తల ద్వారా సేంద్రియ ఎరువుల ఉత్పత్తి గ్రామ పంచాయతీలకు ఆదాయమార్గంను చూపుతుంది. సేంద్రియ ఎరువులను వినియోగించడంవల్ల రసాయనా ఎరువుల శాతం తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. తాజాగా ఏర్గట్ల మండలంలోని నాగేంద్రనగర్ పంచాయతీ ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన సేంద్రియ ఎరువును 20 కిలోల బస్తాను రూ.200లకు విక్రయించారు. ఇలా విక్రయించిన ఎరువుతో పంచాయతీకి రూ.7వేల ఆదాయం సమకూరింది. చిన్న పంచాయతీలో ఉత్పత్తి చేసిన ఎరువును హరితవనం, హరితహారం మొక్కలకు వినియోగించడంతో పాటు రైతులకు, కిచెన్ గార్డెన్ నిర్వహించేవారికి విక్రయించడం వల్ల కొంత ఆదాయం లభించింది. అతి తక్కువ జనాభా ఉన్న పంచాయతీలోనే మొదటి విడతలో రూ.7 వేల ఆదాయం లభిస్తే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో ఈ ఆదాయం మరింత పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమైతుంది. జిల్లాలో 530 గ్రామ పంచాయతీలు ఉండగా అన్నింటిలోను కంపోస్టు షెడ్‌ల నిర్మాణం పూర్తి చేశారు. కంపోస్టు షెడ్‌లలో తడి చెత్తతో వర్మి కంపోస్టును తయారు చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన శిక్షణను గతంలోనే ఇచ్చారు. తడిచెత్తను, పొడిచెత్తను వేరు వేరుగా సేకరించడానికి ప్రత్యేక డబ్బాలను సెర్ప్ ద్వారా గతంలోనే ఇంటింటికి పంపిణీ చేశారు. ఇళ్లలోనే తడి చెత్తను వేరుగా పొడిచెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాల్లో విడి విడిగా వేయడానికి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జిల్లాలో సేంద్రియ ఎరువుల ఉత్పత్తి లక్ష్యానికి అనుగుణంగా సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. అన్ని పంచాయతీల్లో సేంద్రియ ఎరువులను ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకవస్తే ఎంతో మేలు ఉంటుందని పలువురు చెబుతున్నారు. పంటల సాగులో సేంద్రియ ఎరువుల శాతం పెంచి రసాయనాల శాతం తగ్గిస్తే ఖర్చులు తగ్గడంతో పాటు నాణ్యమైన పంటలు చేతికి వచ్చే అవకాశం ఉంది. పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి ప్రతి పంచాయతీ పరిధిలో సేంద్రియ ఎరువుల తయారీని ప్రోత్సహించాలని పలువురు సూచిస్తున్నారు.

ఆర్టీసీని ఆదరించాలి



ఆర్మూర్‌టౌన్: ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీతపవన్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సుమకు దివ్యంగుల బస్‌పాస్‌ను అందజేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కల్పిస్తున్న రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం సురీక్షతమన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఆర్టీసీ కల్పిస్తున్న సేవలపై సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఆర్టీసీ బస్సు అధికారి అశోక్ మాట్లాడుతూ టీ 9 టికెట్ గురించి, శుభకార్యాలకు, నెలవారి సీజన్ టికెట్, విద్యార్థుల ఫ్రీ బస్ పాస్, తిరుమల, తిరుపతి ఆన్‌లైన్ టికెట్ సౌకర్యాల గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీ గంగాధర్, ఎంపీటీసీ వై రాజ్ కుమార్, కార్యదర్శి సుకన్య, సిబ్బంది రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్డీవోగా వినోద్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఆర్డీవో రవి ఆర్మూర్ ఇన్‌చార్జి ఆర్డీవోగా విధులు నిర్వహించారు. కాగా కోరుట్ల ఆర్డీవోగా విధులు నిర్వహించిన వినోద్‌కుమార్ ఆర్మూర్ ఆర్డీవోగా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్మూర్ డివిజన్‌లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానాని అన్నారు. ఎవైన సమస్యలు ఉంటే తమ దృష్టితీసుకురావాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, ఆర్మూర్ డివిజన్ తహసీల్దార్‌లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

నిరంతర విద్యుత్ సరఫరా ఏదీ?



మోర్తాడ్: వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయడం ఎప్పుడో నిలిపివేశారని కేవలం 10 నుంచి 12 గంటల పాటు మాత్రమే లెక్కలేని సమయంలో విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం ఏర్గట్ల మండల కేంద్రంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సీఎం చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, నాయకులు ఆడెపు గంగాప్రసాద్, పెద్దిరెడ్డి రవి, ముస్కు మోహన్, జీవన్‌రెడ్డి, మునీర్, నర్సారెడ్డి, కొత్రిపెల్లి లింగారెడ్డి, రొక్కెడి సంజీవ్, దాసరి సాయన్న పాల్గొన్నారు.



సంక్షిప్తం

కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నియామకం



బోధన్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ మున్సిపాల్ ఫ్లోర్‌లీడర్‌గా అంకు సంధ్యను మాజీ మంత్రి సుదర్శనర్ రెడ్డి నియమించారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినొద్దిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు, చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డిలకు నియామక పత్రాన్ని అందజేశారు.

గురుకుల కళాశాలలో రేపు స్పాట్ అడ్మిషన్లు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ భవనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరాలనుకునే బాలికలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 7995010655 నంబర్‌లో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని బజార్ కొత్తూరు గ్రామంలో నడ్కుడ భోజన్న అనే బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ సంద బాబురాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కే. గణేష్, ఉప సర్పంచ్ గోపుముత్యం బీ ఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు గోపు మొగులాజి, సీనియర్ నాయకులు కదారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గల లాలన వృద్ధాశ్రమంలో రోటరి క్లబ్ ఆఫ్ మాజీ అధ్యక్షుడు రాజ్ కుమార్ అగర్వాల్ దంపతులు గురువారం అన్నధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో వృద్ధాశ్రమానికి తనవంతు సేవలు అందిస్తామన్నారు. ప్రస్తుత రోటరి అధ్యక్ష, కార్యదర్శులు పట్వారి గోపికృష్ణ, పట్వారి తులసి కుమార్, కోశాధికారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంతి హైస్కూల్‌లో ఫ్రెషర్స్ డే

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హైస్కూల్‌లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఆరంబ్ పేరుతో గురువారం స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఇటు పాఠశాలకు, అటు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హిమారాణి, శశాంక్, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాలు పంపిణీ

మాక్లూర్: మండలంలోని చిన్నాపూర్ గ్రామ మహిళ సంఘాలకు గురువారం సర్పంచ్ పుప్పాల లక్ష్మీ, ఎంపీటీసీ ఎం సత్యనారాయణ వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళ సంఘం సీఏ పద్మ, మహిళసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.